క్లుప్తంగా

నేడు సత్యసాయి సేవాకేంద్రం వార్షికోత్సవం

రంగంపేట: ఈలకొలను గ్రామంలోని సత్య సాయి సమాజ సేవాకేంద్రం 11వ వార్షికోత్స వాన్ని శనివారం నిర్వహిస్తున్నట్టు కన్వీనర్ తిక్కిశెట్టి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భం గా తెల్లవారుజామున ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, ఉదయం ఎనిమిది గంటలకు ప్రశాంతి పతాకం ఆవిష్కరణ, తొమ్మిది గంట లకు సత్యసాయి శత వ్రతావధాని యడవల్లి రఘుపతి మాస్టారుచే సత్యసాయి సామూహిక వ్రతం, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరుగుతాయన్నారు. అనంతరం సత్యసాయి సేవా సంస్థల జిల్లా పతాధికారుల సమావేశం జిల్లా అధ్యక్షుడు బులుసు వెంకటేశ్వర్లు అధ్యక్ష తన నిర్వహిస్తారన్నారు.

భక్తిశ్రద్ధలతో మహా చండీహోమం


వడిశలేరులో చండీహోమం చేస్తున్న భక్తులు

రంగంపేట: వడిశలేరులో ఏడీబీ రోడ్డు పక్కన కొలువైన విజయ దుర్గాంబిక ఆలయ రెండో వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఆలయ వద్ద మహా చండీహోమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వేదపండితుడు రేగుడ మిల్లి రామ్‌దేశ్‌శర్మ మాట్లాడుతూ లోక కళ్యాణా ర్థం, గ్రామ శ్రేయస్సు కోసం మహాచండీ హోమం నిర్వహించినట్టు తెలిపారు. స్థానిక పెద్దలు ఏలూరి బుల్లబ్బాయి, అనంతలక్ష్మి దం పతుల ద్వితీయ కుమారుడు రవీంద్ర సతీష్, శ్రీదేవిలతో మహా చండీహోమం, అమ్మవారి మూల విగ్రహానికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేక పూజలను ఆయన చేయించారు. అనంతరం సుమారు మూడు వేల మంది భక్తు లకు అన్నసమారాధన జరిపారు.

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

రంగంపేట: పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతగా చేపట్టాలని ఐటీసీ స్కూల్ కో ఆర్డినే టర్ పి.దుర్గబాబు పిలుపు నిచ్చారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శని వారం ప్రధానోపాధ్యాయుడు వి.పార్థసారథి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. వావ్ ప్రోగ్రాంలో భాగంగా నిర్వహించిన ఇంటర్ స్కూల్ రీసైక్లింగ్ చాంపియన్‌షిప్‌నకు సంబం ధించి పాత పుస్తకాలు, పాత పేపర్లు అందిస్తే దానికి తగిన విద్యాసామగ్రి అందిస్తామన్నారు. ఒక పేపర్‌ను తొమ్మిది సార్లు రీసైక్లింగ్ చేస్తా మని, దీని ద్వారా చెట్లను కాపాడుకోవ చ్చన్నారు. ఒక టన్ను పేపరు తయారు కావా లంటే 17 చెట్లు అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ రీసైక్లింగ్‌కు సహకరిస్తే మన వంతుగా చెట్లను కాపాడుకోవచ్చునన్నారు. ఈజీఎస్ కో ఆర్డినే టర్ ఎస్.రాముడు ఆధ్వర్యంలో ప్రతి పాఠశా లలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

రీసర్వే డీటీ మూర్తికి సన్మానం


డీటీ మూర్తిని సన్మానిస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

సీతానగరం: స్థానిక తహసీల్దార్ కార్యాల యంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ పిచ్చుక సర్వేశ్వరమూర్తిని తహసీల్దార్ ఎ.శ్రీ నివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఆయన రాజమహేంద్రవరం జిల్లా మేనేజర్ సివిల్ సప్లయి కార్పొరేషన్‌కు బదిలీ అయిన సందర్భంగా ఈ కార్యక్రమం జరిపారు.


కొమరిపాలెంలో యోగాసనాలు వేస్తున్న మహిళలు


పందలపాకలో యోగా చేస్తున్న విద్యార్థులు

ఒత్తిడిపై యోగాస్త్రం

- యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం
- నిత్య సాధనతో ఉల్లాసం
- నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

బిక్కవోలు: యోగాసనాలు ఆరోగ్యాన్ని కాపాడు తున్నాయి. ఒంటిని వింటిలా వంచి చేస్తున్న విన్యా సాలు ఆయువును పెంచుతున్నాయి. శ్వాసపై ధ్యాస, ఆలోచనలపై అదుపు, ఆరోగ్యంపై శ్రద్ధ కలిగిస్తున్నాయి. కోవిడ్ మహమ్మారి తర్వాత ఆరోగ్యంపై అందరికీ శ్రద్ధ పెరిగింది. శారీరక ఆరో గ్యంతో పాటు మానసిక ప్రశాంతతను అందించే యోగాకు ప్రాధాన్యం ఎక్కువైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2014లో ఐక్యరాజ్యసమితిలో ప్రసం గించిన సందర్భంగా ఏటా జూన్ 21న అంతర్జా తీయ యోగా దినోత్సవాన్ని జరుపుకొంటున్నారు. అప్పటి నుంచి యోగా ఆవశ్యకత, ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో ప్రపం చ వ్యాప్తంగా అత్యంత ఆదరణ లభించింది. యోగాసనాలు వేయడం వల్ల శారీరకంగా, మానసి కంగా ఉత్సాహంగా ఉంటారు. మెదడు చురుగ్గా పనిచేసి, ఏకాగ్రత లభిస్తుంది. ప్రస్తుతం యువత కూడా జిమ్ కంటే యోగాసనాలపై ఎక్కువగా ఆసక్తి చూపుతోంది.

ఎన్నో ప్రయోజనాలు

శారీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి యోగా ఒక గొప్ప మార్గం. యోగా సాధన వల్ల మనసు, శరీరం రెం డింటినీ ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. విరామం లేకుండా పనిచేసిన తర్వాత యోగా చేస్తే ఒత్తిడి తగ్గుతుంది. శ్వాస పీల్చి కాసేపు బంధించి ఉంచడం వల్ల గుండె, ధమనులు ఆరోగ్యంగా ఉంటాయి. రక్త ప్రసరణ మెరుగవుతుంది. అది గడ్డకట్టకుండా కాపాడడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకో వచ్చు. మైగ్రేన్ తలనొప్పి తగ్గించడానికి కొన్ని యోగాసనాలు సహాయపడతాయి.

నెల రోజులుగా శిక్షణ

యోగా సాధనతో కండరాలు, మోకాళ్లను బలం గా మారతాయి. వయసుతో సంబంధం లేకుం డా అందరూ నిత్యం గంట లేదా 30 నిమిషాలు యోగా చేయడం చాలా మంచింది. దీనివల్ల ఒత్తిడిని తగ్గించుకోవడమే కాకుండా మానవ సం బంధాలు కూడా పెంపొందించుకోవచ్చు. విద్యా ర్థులు ఒత్తిడిని జయించి జ్ఞాపక శక్తిని మెరుగప రుచుకోవచ్చు. ఈ ఏడాది నెల రోజుల ముందు గానే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశా లల్లో యోగాంధ్ర పేరుతో యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు.

ప్రతి ఆసనం ఉపయోగమే

యోగాభ్యాసం సకల సమస్యలకు పరిష్కారం చూపుతుందని అందరూ విశ్వసిస్తున్నారు. అయితే యోగాలో ఒక్కో ఆసనం ద్వారా ఒక్కో ఉపయోగం ఉంటుంది. అనపర్తి నియో జకవర్గంలోని అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట మండలాల్లో యోగాపై ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఉన్నాయి. కొమరిపాలెం గ్రామంలో పురుషులతో పాటు మహిళలు ఎక్కువగా యోగా సాధన చేస్తున్నారు.

నిత్య సాధన



ప్రతి ఒక్కరూ నిత్యం యోగా సాధన చేయడం ద్వారా శారీ రక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత పొందవచ్చు. యోగా అనేది పురాతన భారతీయ సాధన. శరీరం, మనసు, ఆత్మల మధ్య సమతుల్యతను సాధించేందుకు సహాయపడుతుం ది. 25 ఏళ్లుగా ప్రతిరోజూ యోగా చేస్తున్నాం.
– సబ్బెళ్ల పురోషోత్తమరెడ్డి, యోగా గురువు, బలభద్రపురం

ఆరోగ్యానికి భరోసా



నేటి ఉరుకులు, పరుగుల జీవి తంలో ప్రతి ఒక్కరూ నిత్యం ఒత్తిడికి గురవుతున్నారు. దీని వల్ల లేనిపోని రోగాలు వస్తున్నాయి. యోగా నేర్చుకోవడం వల్ల శరీరంలోని ప్రతి అవయవానికి కదలిక ఏర్పడి కొత్త శక్తి వస్తుంది. అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చు.
– యాసలపు శ్రీనివాస్, పందలపాక

రోజంతా ఉల్లాసం



ప్రతి రోజూ ఉదయం, సాయం త్రం కొంత సమయం యోగా చేయటం వల్ల రోజంతా ఉల్లా సంగా ఉంటారు. అన్ని వయసుల వారూ యోగా సాధన చేయవచ్చు. విద్యార్థులు చదువులో చురుగ్గా ఉండడంతో పాటు జ్ఞాపక శక్తి పెరుగుతుంది.
– దార్వంపూడి యువరాజారెడ్డి, యోగా గురువు, పీడీ, పందలపాక ఉన్నత పాఠశాల

మహిళలకు ఆసక్తి



నేటి సమాజంలో పురుషులతో పాటు మహిళలు కూడా ఎక్కువ ఒత్తిడికి గురవుతున్నారు. ఈ నే పథ్యంలో వారికికూడా యోగాపై ఆసక్తి పెరిగింది. నేను 60 మంది యోగా నేర్పుతున్నాను.
– కర్రి రాణి, మహిళా యోగా గురువు, కొమరిపాలెం


యువత పోరు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి తదితరులు

కూటమి మోసంపై 'యువత పోరు'

- 23న కలెక్టరేట్ వద్ద ఆందోళన
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

అనపర్తి : కూటమి నాయకుల హామీలను నమ్మి, దగా పడిన విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై గళమెత్తడానికి వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఈ నెల 23న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద ఆందోళన కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్టు మాజీ ఎమ్మెల్యే, పార్టీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం అనపర్తిలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు హాస్టల్, మెస్ చార్జీలు, ట్యూషన్ ఫీజులు నిలిపివేశారన్నారు. ప్రభుత్వం సక్రమంగా నిధులు విడుదల చేయకపోవడంతో ఆయా కళాశా లల యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నాయన్నారు. విద్యార్థుల సమస్యలపై పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని బలపరుస్తూ ఈ నెల 23న బొమ్మూరులోని కలెక్టరేట్ వద్ద జరిగే ఆందోళనకు భారీగా విద్యార్థులు, నిరు ద్యోగులు తరలిరావాలని కోరారు. అనంతరం యువత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించారు. పార్టీ రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి నల్ల మిల్లి విజయరెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేశారన్నారు. మండల యువజన విభాగం అధ్య క్షుడు దుర్గారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, అనపర్తి టౌన్ కన్వీనర్ నల్లమిల్లి బాల మురళీకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ కుట్రలను ఎండగట్టాలి

- మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- ఉత్సాహంగా 'నా కార్యకర్తలు – నా కుటుంబం'


రాజవరంలో కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

కోరుకొండ: కూటమి ప్రభుత్వ కుట్రలను ఎండగట్టా లని, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. నా కార్యకర్తలు – నా కుటుంబం కార్యక్రమంలో భాగం గా కోరుకొండ మండలం రాజవరంలో శుక్రవారం కణుపూరు, రాజవరం గ్రామాలకు చెందిన పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా జక్కంపూడి రాజా మాట్లాడుతూ సంక్షేమ పథ కాల సారథిగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. అందుకే ఆయన ఎక్కడకు వెళ్లినా జనం సునామీలా వస్తున్నార న్నారు. సమావేశంలో జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు, నాయకులు గణేశుల పోసి, కళ్యాణం రాంబాబు, కణుపూరు సర్పంచ్ కరణం రమణ, రాజవరం సర్ప ంచ్ అడపా సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సమర్థవంతంగా రెవెన్యూ సేవలు


రంగంపేటలో సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ అనసూయ


సీతానగరంలో రెవెన్యూ దినోత్సవంలో పాల్గొన్న తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు

రంగంపేట: రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు మరింత సమర్థవంతం గా సేవలు అందిం చాలని తహసీల్దార్ కోసు అనసూయ సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాల యంలో శనివారం రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు, రైతుల ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రెవెన్యూ సేవలను అందించడమే లక్ష్యంగా సిబ్బంది పని చేస్తున్నారన్నారు. అనంతరం 2024–25 సంవత్సరంలో రెవెన్యూ శాఖకు విశిష్ట సేవలు అందిం చిన ఉద్యోగులను గుర్తించి, 20 మంది కార్యాలయ సిబ్బందికి, రెవెన్యూ అధి కారులకు, సహాయకులకు, సర్వేయర్లకు ప్రశంసాపత్రాలు అందించారు. పలు వురు రిటైర్, సీనియర్ ఉద్యోగులను సత్కరించారు. డిప్యూటీ తహసీల్దార్ వి.రంజిత్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఎండీ పర్వీన్ సుల్తానా, వీఆర్‌ఓలు, వీఆర్‌ఏలు, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సీతానగరం: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెవెన్యూ డే ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశా భివృద్ధిలో రెవెన్యూ శాఖ కీలక పాత్ర వహిస్తుందన్నారు. ఆర్ఐ, వీఆర్వో, వీఆర్ఏ విధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహ సీల్దార్ సునీత, ఆర్ఐ రవీంద్ర, జూనియర్ అసిస్టెంట్ మురళీకృష్ణ, కూటమి నాయకులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

లైన్‌మన్ లేక ఆరు నెలలుగా అవస్థలు


మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ తేతలి సుమ

బిక్కవోలు: స్థానిక మం డల పరిషత్ కార్యా లయం వద్ద ఎంపీపీ తేతలి సుమ అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా వివిధ శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షిం చారు. ముందుగా వ్యవసాయ శాఖ ఏవో శామ్యూల్ జాన్ మాట్లాడుతూ ఖరీ ఫ్‌లో స్వర్ణ రకం బదులు మెరుగైన ఎంటీయూ 1318 రకం రైతులు వాడాలని సూచించారు. ఊలపల్లి ఎంపీటీసీ బండారు శివ మాట్లాడుతూ కరకుదురు – రాజమహేంద్రవరం బస్సు ఆర్టీసీ బస్సు ఉదయం, రాత్రి మాత్రమే వస్తోం దని, ఒక్కసారి అది కూడా రావడం లేదని ఫిర్యాదు చేశారు. ఆరికరేవులు, మెళ్లూరు మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని ఎంపీటీసీ చక్రధరరావు కోరారు. బలభద్రపురం గ్రామంలోని లైన్‌మన్ ఆరు నెలలు లేకపోవడం ఇబ్బందులు పడుతున్నామని సర్పంచి బుంగా రామారావు సభ దృష్టికి తీసు కువచ్చారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ కొన్ని సాంకేతిక కారణంగా కొంత మంది తల్లికివందనం రాలేదని, దీంతో ప్రజలు సచివాలయం వస్తే సిబ్బంది సమాధానం సరిగ్గా ఉండడం లేదన్నారు. కార్యదర్శులు అందు బాటు ఉండడం లేదని ఫిర్యాదు వస్తున్నాయన్నారు. వారు పనిమీద బయటకు వెళితే మూమెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ రొంగల పద్మావతి, వైస్ ఎంపీపీ పెంకె మం గయ్యమ్మ, ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాశాలమ్మకు ప్రత్యేక పూజలు


పాశాలమ్మను దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

సీతానగరం: కాటవరం గ్రామ దేవత పాశాలమ్మ జాతర సందర్భంగా వైఎ స్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా శుక్రవారం అమ్మవా రిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా చండీ హోమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీసులు అందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, పార్టీ కో కన్వీనర్ కరుటూరి శ్రీహరి బాబు, ఎంపీటీసీ సభ్యుడు తాడేపల్లి వెంకట్రావు, పార్టీ నాయకులు కవల కృష్ణ మూర్తి, చిట్టూరి వెంకట రామారావు, చిట్టూరి సురేంద్ర, జాస్తి సతీష్, కరుటూరి సుబ్బారావు, చెరుకూరి నాని, కర్రి రెడ్డి, బొల్లి సత్యనారాయణ ఉన్నారు.

24న సర్వసభ్య సమావేశం

సీతానగరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 24వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని ఎంపీడీవో ఎం.భారతి శుక్ర వారం తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వివిధశాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

రాజానగరం: జాతీయ రహదారిపై తూర్పుగానుగూడెం వద్ద జరిగిన ప్రమా దంలో తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ శుక్రవారం మృతి చెందిందని స్థానిక ఎస్సై నాగార్జున తెలిపారు. కాకినాడ జిల్లా గండేప ల్లి మండలం మురారికి చెందిన దేవరకొండ సూర్యారావు తన భార్య గంగాభ వానితో కలసి మోటారు సైకిల్‌పై రాజమహేంద్రవరం వెళ్లి వస్తుండగా గురు వారం రాత్రి ప్రమాదానికి గురయ్యారు. బైకు వెనుక భాగంలో తగలించిన బ్యాగ్ ఒకటి వెనుక నుంచి వస్తున్న వాహనానికి తగులకోవడంతో రోడ్డుపై పల్టీ కొట్టారు. ఈ సంఘటనలో గంగాభవానీ తలకు బలమైన గాయం కావడంతో ఆమెను చికిత్స కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తర లించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారు. సూర్యారావుకు స్వల్పంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదానికి కారణమైన వాహనం ఆగకుండా వెళ్లిపోయింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యోగాతో ఆరోగ్యకర జీవనం

బిక్కవోలు: యోగాతో ఆరోగ్యకర జీవనం సాగించవచ్చని పీడీ దార్వంపూడి యువరాజారెడ్డి అన్నారు. పందలపాకలోని పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నాహక కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా పాఠశాల హెచ్‌ఎం చిర్ల శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులు యోగా సాధన చేశారు.

జయప్రదం చేయాలి

పెదపూడి: మండలంలోని అన్ని పంచాయతీల పరిధిలో శనివారం నిర్వ హించే ప్రపంచ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీఓ కొవ్వూరి నరేంద్రరెడ్డి కోరారు. పెదపూడి పంచాయతీ కార్యాలయంలో సచివాలయం అధికారులు, యానిమేటర్లు, డ్వాక్రా యానిమేటర్లకు శుక్ర వారం అవగాహన సదస్సు నిర్వహించారు. నరేంద్రరెడ్డి మాట్లాడుతూ యోగాసనాలు వేయడానికి నిర్దేశించిన ప్రదేశాలకు ఉదయం 6.30 గంట లకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ ఎం.సత్యనారా యణరెడ్డి, సచివాలయం కార్యదర్శి జి.ఉషారాణి పాల్గొన్నారు.

సీతాపతిరావుకు ఉత్తమ తహసీల్దార్ అవార్డు


ఉత్తమ తహసీల్దార్ అవార్డు అందుకుంటున్న సీతాపతిరావు

పెదపూడి: కాకినాడ జిల్లా ఉత్తమ తహసీల్దార్‌గా పెదపూడి మండల రెవెన్యూ అధికారి పీవీ సీతాపతి రావు కలెక్టర్ షణ్మోహన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పెదపూడి రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. రెవెన్యూ దినోత్సవం సందర్భంగా కాకినాడ కలెక్టరేట్‌లో అవార్డు అందజేశారన్నారు. విధి నిర్వహణలో ప్రతి అధికారి అంకితభావంతో పనిచేయాలన్నారు. ఆయనకు డిప్యూటీ తహసీల్దార్ గోవిందు, వీఆర్వోలు అభినందనలు తెలిపారు.

విజయదుర్గమ్మకు పంచామృతాభిషేకం

పెదపూడి: సంపర గ్రామంలో కొలువైన విజయ దుర్గ అమ్మవారికి శుక్రవారం పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కం కుమ పూజలు చేసి, వివిధ రకాల పుష్పాలతో చీర కట్టి భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి, అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చ కుడు ఖండవిల్లి హనుమంతాచార్యులు భక్తులతో లలిత, విష్ణు సహస్ర పారాయణ చేయించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.